# జనవరి - 2014

# రాశిఫలాలు

# <u>కన్య</u>

**మొదటివారం :** ప్రజా సంబంధాలను వృద్ధి చేసుకోగలుగుతారు. లలిత కళల పట్ల అభిరుచిని కనబరుస్తారు. చిన్నతరహా పరిశ్రమల వారికి చిరు వ్యాపారస్తులకు సాఫ్ట్‌వేర్ రంగంలోని వారికి అనుకూలంగా ఉంటుంది. అనుకున్న విధంగా నిర్ణయాలను అమలు చేయగలుగుతారు. శుభప్రదమైన ఖర్చులను గ్రహస్థితి సూచిస్తోంది. ఎదుటివారు చెప్పేది ఆసాంతం వినడం, విసుగు, కోపాలకు దూరంగా ఉండటం వలన లాభపడగలుగుతారు. అవసరాలకు తగినంత ధనాన్ని సమకూర్చుకోగలుగు తారు. నిత్యం ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీదేవిని పూజించడం చెప్పదగిన సూచన.

**రెండవ వారం :** నూతన పరిచయాలు పెరుగుతాయి. పెట్టుబడులకు లాభాలు పొందుతారు. అప్రయత్న కార్యసిద్ధి. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. దూరపు బంధువులను కలుసుకుని ముఖ్యవిషయాలు చర్చిస్తారు. ఇంటర్వ్యూలకు హాజరువుతారు. భాగస్వామ్య వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.  ఉద్యోగులకు హోదాలు దక్కుతాయి. రాజకీయ కళారంగాల వారికి యోగదాయకంగా ఉంటుంది. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. కుటుంబ సభ్యులతో కలిసి విందు, వినోదాలలో పాల్గొంటారు. ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది. వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు.

**మూడవ వారం :** ఆర్థిక లావాదేవీలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. పాత బాకీలు వసూలవుతాయి. మిత్రబృందంలోని ఒకరు మీతో శత్రుత్వం పెంచుకునే సూచనలున్నాయి. జీవితభాగస్వామి సలహాలను పాటిస్తారు. రెండు, మూడు విధాలుగా ఆశించిన కార్యక్రమాలను పురోభివృద్ధిలో నడిపించడానికి కావలసిన సహాయ సహకారాలు లభిస్తాయి.  సంఘంలో గౌరవానికి లోటు ఉండదు. దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఉద్యోగాలలో ఎదురైన చికాకులు తొలగుతాయి. నిత్యం కాలభైరవాష్టకం పఠించండి. కాలభైరవ రూపును మెడలో ధరించండి.

**నాలుగవ వారం :**   ఈ వారం  తేలికగాసాగుతాయనుకున్న కార్యక్రమాలు తప్ప క్లిష్టమైన, నూతనమైన విషయ వ్యవహారాలను పరిగణలోనికి తీసుకోకండి. వృత్తి, ఉద్యోగాల పరంగా చిట్టిపొట్టి చికాకులు తప్పక పోవచ్చు. ఋణాలు లభిస్తాయి. సహోదర వర్గంతో స్వల్పమైన విభేదాలు చోటు చేసుకుంటాయి. ముఖ్యమని మీరు భావించిన  అంశాలు సానుకూల బాటలో ఉండటం మీకు సంతృప్తిని కలిగిస్తుంది. రాజకీయాలకు, వివాదాలకు అయినంత దూరంగా ఉంటారు.  ప్రశాంతత కోసం ధ్యాత్మికతపైన దృష్టిని సారిస్తారు.  నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

# ఫిబ్రవరి - 2014
# రాశిఫలాలు
# కన్య

**మొదటి వారం :** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక విషయాలలో ఒడిదుడుకులు తొలగుతాయి. ఋణాలు తీరతాయి. గృహ నిర్మాణ ఆలోచనలు సాగిస్తారు. సంఘంలో గౌరవం పొందుతారు. ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదుర్చుకుంటారు. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు లాభిస్తాయి. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండటం మంచిది. భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. సంభాషణలు, చర్చలు పురోగమనంలో ఉంటాయి. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్వదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**రెండవ వారం :** మాటల చాతుర్యంతో అందరిని ఆకట్టుకుంటారు. సకుటుంబంగా వివాహాది శుభకార్యాలలో పాల్గొంటారు. కీళ్ళనొప్పులు బాధిస్తాయి. సందర్భోచితమైన నిర్ణయాలు లబ్దిని చేకూరు స్తాయి. సాంకేతిక రంగంలోని వారికి అనుకూలంగా ఉంటుంది. మధ్యవర్తులను ఆశ్రయించి దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించుకోవడానికిగాను చేసే ప్రయత్నాలు నామమాత్రంగా ఫలిస్తాయి. తొందరపాటు, అహంభావ ధోరణి ఈ రెండింటినీ విడనాడగలిగితే ఈ వారం మీరు మరింతగా లబ్దిని పొందుతారు. నిత్యం అష్టమూలికా తైలంలో లక్ష్మీతామర వత్తులనుంచి దీపారాధన చేయడం చెప్పదగినది.

**మూడవ వారం :** సోదరి వర్గానికి సహాయం అందిస్తారు. పలుకుబడి కలిగిన వ్యక్తులను కలుస్తారు. ప్రయాణాలు లాభిస్తాయి. విద్యపైన అధికశ్రద్ధను చూపగలుగుతారు. ఆర్థిక పరిపుష్టిని సాధించడానికి తగు మార్గాలను అన్వేషిస్తారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. రాజకీయ, పారిశ్రామిక రంగాలలోని వారికి అనుకూలంగా వుంటుంది. అరుదైన ఆహ్వానాలు అందుతాయి. ఇష్టారాజ్యం భరతుని పట్టం అన్న విధంగా వ్యవహరిస్తున్న అత్మీయ వర్గాన్ని సవ్యమైన దారిలో నడిపించవలసిన పరిస్థితి గోచరిస్తోంది. గతంలో తిరస్కరించిన కొన్ని అంశాలను తిరిగి పరిగణలోనికి తీసుకుంటారు.

**నాలుగవ వారం :** దీర్ఘ కాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు. సంఘంలో కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి. వ్యాపారానికి సంబంధించి నూతన ఒప్పందాలు కుదుర్చుకుంటారు. క్రొత్త విషయాలు తెలుసుకోవడం పట్ల ఆసక్తి చూపుతారు. బంధు,మిత్రుల నుండి శుభవార్తలను అందుకుంటారు.శుభకార్యాలలో పాల్గొం టారు. విదేశీ, విద్యా, ఉద్యోగ యత్నాలు కలిసి వస్తాయి. దైవ భక్తి అధికమవుతుంది. దానధర్మాలు చేస్తారు. పొదుపు పథకాలు అమలుకు నోచుకోవు. ప్రకటనలు లాభిస్తాయి. సంగీతపరమైన పరికరాలను కొనుగోలు చేసే సూచనలున్నాయి.

# మార్చి - 2014
# రాశిఫలాలు
# కన్య

**మొదటి వారం :** దైనందిన జీవితంలో మార్పులను చేస్తారు. కృషి, పట్టుదల అధికమవుతాయి. నివురుగప్పిన నిప్పులా ఉన్న సమస్యలు ఒక్కొక్కటిగా ముందుకు వస్తాయి. ధైర్యంగా ఎదుర్కోగలుగు తారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు తమ గొప్పలు చెప్పుకుంటూ విసిగించేవారు మీకు తారసపడతారు. మీ లాభాలలో వాటాలు పొందడానికి కొందరు స్వార్థపరులు మీకు సన్నిహితమయ్యేప్రయత్నాలు చేస్తారు. ఆదాయ వ్యయాలు సరిసమానంగా ఉంటాయి. బాధ్యతల బరువు పెరుగుతున్నట్లుగా అనిపిస్తుంది. రహస్య ఋణాలు చేసే సూచనలున్నాయి. నిత్యం హనుమాన్ చాలీసా పఠించడం చెప్పదగినది.

**రెండవ వారం :** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది. కుటుంబంలో శుభకార్యాలు జరిగే సూచనలు ఉన్నాయి. జీవిత భాగస్వామితో ఏర్పడిన విభేదాలు పరిష్కారమై ఊరట చెందుతారు. ఎదుటి వారి విషయంలో మాత్రం జోక్యం వద్దు. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఆకస్మిక ప్రయాణాలలో నూతన మిత్రులతో పరిచయాలు ఏర్పడతాయి. విద్యాభివృద్ధిని మరింతగా సాధించడానికి ఈ రాశి విద్యార్థినీ విద్యార్థులు నిత్యం సరస్వతీ తిలకం ధరించడం చెప్పదగినది.

**మూడవ వారం :** ఋణాలు ఇవ్వడం, ఋణాలు తీసుకోవడం రెండూ కలిసి రాలవు. ఆరోగ్యపరంగా స్వల్పమైన చికాకులు అంతోఇంతో ఇబ్బంది పెడతాయి. బ్యాంక్‌లోన్లు మంజూ రవుతాయి. మితంగా మాట్లాడటం మంచిది. దేశభక్తి రాజకీయాలు వంటి అంశాలపైన దృష్టి మారుతుంది. మిత్రవర్గంలోనికి కొత్త వారికి చోటు కల్పిస్తారు. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండటం చెప్పదగినది. ముక్కుసూటి వ్యవహారాల వలన లాభం కన్నా నష్టమే అధికంగా ఉంటుంది. వ్యాపారస్తులకు లాభాలు రొటేషన్ల రూపంలో ఉంటాయి. దృష్టిదోషం అధికంగా ఉంటుంది. నిత్యం నాగసింధూరం ధరించడం చెప్పదగినది.

**నాలుగవ వారం :** ఈ వారం ఆదాయాన్ని మించిన ఖర్చులను గ్రహస్థితి సూచిస్తోంది. సినీ కళా పరిశ్రమలలోని వెలకువగా వ్యవహరించడం మంచిది. రోజూ వారి సంతకాలు చేసేటప్పుడు, ముఖ్యమైన అగ్రిమెంట్లు కుదుర్చుకునేటప్పుడు ఒకటికి రెండుమార్లు పరిశీలించుకోండి. కొత్తదనాన్ని కోరుకుంటారు. హాయిగా కాలం గడపడానికి మార్గాలను అన్వేషిస్తారు. అందుకుపరిస్థితులు సహకరించవు. ఉన్నతాధికారులతో మాట్లాడేప్పుడు సంయమనం పాటించడం మంచిది. నిత్యం ఇంద్రాణి రూపుని ధరించండి. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

# ఏప్రిల్ - 2014
# రాశిఫలాలు
# కన్య

**మొదటి వారం :** ముఖ్యమైన వ్యవహారాలు ఆలస్యంగా పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. తగాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండడం మంచిది. తెల్ల జిల్లేడు వత్తులు అష్టమూలికా తైలంతో కలిపి ప్రతిరోజు దీపారాధన చేయడం చెప్పదగినది. నూతన ఒప్పందాల విషయంలో తొందరపాటు వద్దు. దూరపు బంధువులను కలిసి కీలక సమాచారం తెలుసు కుంటారు. షేర్ల,భూముల క్రయవిక్రయాలు వాయిదా వేయండి. వారాంతంలో అనుకూలమైమ మార్పులు గోచిరస్తున్నాయి. అనుభవం నేర్పిన గుణపాఠాలతో దైనందిన జీవితంలో కొన్నిమార్పులను చేర్పులను చేస్తారు.

**రెండవవారం:** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. వివాహ యత్నాలు అనుకూలిస్తాయి. భూములకు సంబంధించిన అగ్రిమెంట్లు చేసుకుంటారు. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. చిన్ననాటి మిత్రుల నుండి సహాయం అందుతుంది. మీ మాటల చాతుర్యంతో అందరినీ ఆకట్టుకుని ముఖ్యమైన పనులలో విజయం సాధిస్తారు. ఆభరణాలు కొనుగోలు చేస్తారు. శత్రువుల కుతంత్రాలను తెలివి తెలుసుకుంటారు. వ్యాపారాలు అభివృద్ధి బాటలో ఉంటాయి. బదిలీ యత్నాలు ముమ్మరం చేస్తారు. రాజకీయ, కళారంగా వారికి విదేశీయానం. నిత్యం నాగసింధూరం ధరించండి.

**మూడవ వారం :** సంఘంలో పలుకుబడి కలిగిన ప్రముఖులతో చర్చిస్తారు. ప్రత్యర్థులు, మిత్రులుగా మారతారు. నూతన విద్యా, ఉద్యోగావకాశాలు లాభిస్తాయి. సంఘసేవాకార్యక్రమాలపై దృష్టిని సారిస్తారు. జీవిత భాగస్వామి సలహాలు స్వీకరిస్తారు. ఆశ్చర్యకరమైన ఆహ్వానాలు అందుతాయి. కొన్ని సమస్యల నుండి బయటపడతారు. నూతన ప్రయత్నాలలో పురోగతిని సాధిస్తారు. బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. వీసా, పాస్‌పోర్ట్ వంటి అంశాలపైన ప్రముఖంగా దృష్టిని సారిస్తారు తనకు మాలిన ధర్మం తగదని అనుభవ పూర్వకంగా తెలుసుకుంటారు.

**నాలుగవ వారం :** ప్రశాంతంగా నిబ్బరంగా ఉంటారు. విద్యార్థులు చదువుమీద శ్రద్ధను కనబరుస్తారు. అధికమొత్తంలో ధనాన్ని ఋణ రూపేణా గ్రహిస్తారు. పదవులను సద్వినియోగం చేసుకుంటారు. ఎక్కువగా ఆధిపత్యపు పోరు ప్రతి చోట ఇబ్బంది పెడుతుంది. భావాలలో స్థిరత్వం లోపిస్తుంది. పలురంగాల పట్ల మీకున్న పరిజ్ఞానం ఈ వారం ఉపకరిస్తుంది. ఒక వర్గం వారిని సంతోషపెట్టడానికి మరొక వర్గంతో శత్రుత్వం వహించవలసిన అవసరం లేదని గ్రహించండి. నిగూఢమైన మీ మనస్తత్వం వలన లాభనష్టాలు రెండూ సరిసమానంగా ఉంటాయి. నిత్యం కాలభైరవ రూపును మెడలో ధరించండం, కాలభైరవాష్టకం పఠించడం మంచిది.

# మే - 2014
# రాశిఫలాలు
# కన్య

**మొదటి వారం :** ఈ రాశి వారికి ఈ వారం అనేక అనుకూల ఫలితాలు సూచిస్తున్నాయి. అభివృద్ధి పథంలో ముందంజ వేస్తారు.నిరుద్యోగులకు శుభకాలం. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. నూతన విద్యలపై ఆసక్తి చూపుతారు. వాహనయోగం  పొందుతారు. కొత్త వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేసే టప్పుడు, వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించండం చెప్పదగిన సూచన. మీరు ఆశించిన రంగంలో  మరింతగా పురోభివృద్ధిని సాధించవలసి ఉన్నదని భావిస్తారు. కొత్త ప్రణాళికలను అవలంబిస్తారు. నిష్కల్మషమైన మనస్తత్వం మీ పాలిట శ్రీరామ రక్షగా నిలుస్తుంది. నిత్యం నాగసింధూరం ధరించండి.

**రెండవ వారం :** జాయితీగా వ్యవహరిస్తారు. ఖర్చులను అదుపులో ఉంచుకొనడానికి ప్రయత్నిస్తారు. సుదీర్ఘ కాలపు పెట్టుబడుల జోలికి వెళ్ళకండి. కీలమైన నిర్ణయాల వలన మీ జీవితం ఒక మంచి మలుపు తిరుగుతుంది. ప్రస్తుతం మీరు చేస్తున్న కృషికి గాను భవిష్యత్తులో మంచి ఫలితాలను అందుకోగలుగుతారు. నిరాశ నిస్పృలకు తావివ్వకండి. మీ ఆలోచనలు, మాటల ద్వారా ఎదుటి వారిని నియంత్రించాలని ప్రయత్నిస్తారు. అవివాహితులకు వివాహ సాఫల్యత సిద్ధి కలుగుతుంది. మీకు అర్థం కాని విషయాలను కూడా తెలిసినట్లుగా ప్రవర్తిస్తారు. ఇందువలన లాభం కన్నా..... నష్టమే ఎక్కువగా ఉంటుంది.

**మూడవ వారం :** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. నూతన ఒప్పందాలు కలిసి వస్తాయి. సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు. సమస్యలు తీరి ప్రశాంతత లభిస్తుంది. అనుకోని అతిథుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. షేర్లు, భూముల క్రయ,విక్రయాలలో లాభాలు పొందుతారు. దూరప్రాంతాల నుండి సంతోషకరమైన వార్తలు వింటారు కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. నూతన వస్తువులను కొనుగోలు చేస్తారు. కీలక బాధ్యతలలో మీరు నిర్వహించే తీరు ప్రసంశనీయంగా ఉంటుంది. నిత్యం అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయడం చెప్పదగినది.

**నాలుగవ వారం :** నూతన కార్యక్రమాలను అనుకున్న విధంగా ప్రారంభించగలుగుతారు. కాంట్రాక్టు వర్క్స్, ఆర్డర్స్ లాభదాయకంగా ఉంటాయి. వ్యక్తిగత అవసరాలకు, సదుపాయాలకు, కొత్త పెట్టుబడులకు, విహార యాత్రలకు ధనం అధికంగా ఖర్చు చేస్తారు. ప్రచురణకు సంబంధించిన వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది. ఒక సందర్భంలో బాధ్యతల వత్తిడి వలన వృత్తి, ఉద్యోగాలలో తలమునకలై ఉండటం వలన ఇతరులకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలుపుకోలేరు. ఆహార,ఆరోగ్య నియమాలను తు.చ. తప్పకుండా పాటించడం చెప్పదగినది. గృహం కొనుగోలు సానుకూల పడుతుంది.

# జూన్ - 2014
# రాశిఫలాలు
# కన్య

**మొదటి వారం :** నూతన కార్యక్రమాలు ప్రారంభించడానికి గాను ఏర్పడిన అవాంతరాలు తొలగిపోతాయి. శుభవార్తలకు సంబంధించిన తీపి కబురు ఆనందం కలిగిస్తుంది. విందు, వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు. సంతానం పైన ఎక్కువగా దృష్టిని కేంద్రీకరిస్తారు. బ్యాంక్ ఋణాలు మంజూరవుతాయి. విదేశాలలోని మీ స్నేహితులు లేక ఆప్తులు మాట సహాయమే తప్ప ఆర్థిక సహాయాన్ని అందించరు. పరిపరి విధాలుగా ఆలోచనలను సాగిస్తారు. రాజకీయ, సినీకళారంగాలలోని వారికి అనుకూలంగా ఉంటుంది. ఫోన్ సంభాషణలను ఎక్కువగా సాగిస్తారు. ప్రణాళికలను క్రమపద్ధతిలో రూపొందించుకోలేరు.

**రెండవ వారం :** కుటుంబ వ్యవహారాలు కొంత చికాకు కలిగిస్తాయి. వివాదాలకు దూరంగా వుండండి. ముఖ్యమైన వ్యక్తులను కలుసుకుని కీలకమైన వాగ్దానాలు తీసుకుంటారు. స్థిరాస్థి వివాదాల పరిష్కారానికి గాను మధ్యవర్తులను ఆశ్రయిస్తారు. వృత్తి వ్యాపారాలు అనుకూలంగా వుంటాయి. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. కుటుంబంలోని ఒకరికి ఉన్నతమైన అవకాశాలు కలిసి వస్తాయి. శత్రువర్గం యొక్క బలహీనతలు తెలిసి వస్తాయి. ఆర్థిక విషయాలను దృష్టిలో ఉంచుకొని అందరూ మీతో స్నేహాన్ని నటిస్తున్నారని భావిస్తారు. సమాజపు పోకడ ఆశ్చర్యం కలిగిస్తుంది. నిత్యం నాగసింధూరం ధరించండి.

**మూడవ వారం :** కుటుంబసభ్యులతో కలిసి సంతోషంగా గడుపుతారు. ముఖ్యమైన వ్యవహారాలు విజయ వంతంగా పూర్తి చేస్తారు. ప్రమోషన్స్, పెండింగ్ వ్యవహారాలు పరిష్కారదశకు వస్తాయి. మీ శత్రువర్గం మీపై చేసే నిందలు, ఆరోపణలు నిజాలు కావని అందరూ గ్రహిస్తారు. ఊహించని ప్రయాణాలు చేస్తారు. వినోద కార్యక్రమాలు ప్రాధాన్యతను సంతరించుకుంటాయి. సన్నిహిత మిత్రవర్గం మీలోని లోపాన్ని ఎత్తి చూపి కొన్ని సూచనలను చేస్తారు. అవి నిజమేనని మీరూ భావిస్తారు. కానీ! ఆచరణలో పెట్టరు. రహస్య ఋణాలు, రహస్య కార్యాచరణలను ఈ వారం గ్రహస్థితి సూచిస్తోంది.

**నాలుగవ వారం :** మీరు చెల్లించవలసిన చెల్లింపులకు గాను వత్తిడి అధికమవుతుంది. అన్యాయమైన ప్రవర్తన కలిగిన వారి వలన స్వల్పమైన ఒడిదుడుకులను ఎదుర్కొంటారు. బంధుప్రీతి స్నేహితులకు మీ పరిధులను మించి సహాయ సహకారాలను అందించడం వంటి అంశాల వలన ఈ వారం మీ వ్యక్తిగత ప్రయోజనాలు మరుగున పడతాయి. మీ సమకాలీకులు మీకన్నా.... ఊహించని గొప్ప స్థాయిలో ఉండటం మిమ్మల్ని ఆలోచింప చేస్తుంది. మీపై పెత్తనం చెలాయించాలను కున్న వారికి చేదు అనుభవాలు ఎదురవుతాయి. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

# జూలై - 2014
# రాశిఫలాలు
# <u>కన్య</u>

**మొదటి వారం :** ఎదురు చూడని అవకాశాలు లాభిస్తాయి.ఏపని చేపట్టినా విజయవంతంగా పూర్తి చేస్తారు. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు.భూ వివాదాల నుండి బయటపడతారు. జీవిత భాగస్వామి ద్వారా ధనలాభం పొందుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. దైవ దర్శనాలు చేసుకుంటారు. విచిత్రమైన మనస్తత్వం కలిగిన వారితో ముఖాముఖి చర్చలు జరుపవలసి రావడం, ఇబ్బందిగా పరిణమిస్తుంది. మీకు చేసిన చిన్నపాటి సహాయం కూడా భూతద్దంలో చూపే వారు మీ సమీపంలో ఉంటారు.  నిత్యం ఎరుపురంగు వత్తులతో దీపారాధన చేయండి.

**రెండవ వారం :** ఆప్తుల జోక్యంతో కుటుంబ సభ్యులతో ఏర్పడిన విభేదాలను పరిష్కరించు కుంటారు. అనుకోకుండా చిన్నపాటి విందు కార్యక్రమాలలో పాల్గొంటారు.  ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.  భూముల క్రయవిక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు. గృహం, వాహనాల కొనుగోలు యత్నాలు సాగిస్తారు. నూతన వ్యక్తులతో పరిచయాలు మిత్రత్వానికి దారి తీస్తాయి. ఏ రంగంలోనైనా ఓటమిని అంగీకరించరు. నాయకత్వ లక్షణాలను కలిగి ఉంటారు. మొండిబాకీలను రాబట్టుకోవడానికి కొత్త మార్గాలను అవలంబిస్తారు. మాట పట్టింపులు చిన్నపాటి ఒడిదుడుకులకు దీరితీస్తాయి

**మూడవ వారం :** ఈ వారంలో  చిట్టిపొట్టి సమస్యలు చికాకు కలిగిస్తాయి. మీకు ఎంతమాత్రం సంబంధంలేనటువంటి వివాదాలలోకి మిమ్మల్ని లాగే ప్రయత్నాలు జరుగుతాయి. ప్రయాణాలు వాయిదా వేసుకోవడం మంచిది. వృత్తి, ఉద్యోగ వ్యాపారాల పరంగా చెప్పుకోదగిన మార్పులు, చేర్పులు చోటు చేసుకోవు. అందరూ మంచి వారు కారు. అందరూ చెడ్డవారు కారని గ్రహించండి. మాతృవర్గీయ బంధువుల నుండి మాట సహాయాన్ని అందుకుంటారు. నిత్యం రుద్రకవచం పఠించడం, నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి  స్నానమాచరించండి.

**నాలుగవ వారం :** ముఖ్యమైన  పనులను పూర్తి చేయగలుగుతారు.విలువైన వస్తువుల, వాహనాల, స్థలాల, కొనుగోలు వ్యవహారాలు ఊపందుకుంటాయి. ఒకటికి మించిన వ్యాపారాలను ప్రారంభించ డానికి గాను శ్రీకారం చుడతారు. తీర్థయాత్రలు చేస్తారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. ప్రముఖులను కలుస్తారు. శుభకార్యాలను నిర్వహిస్తారు. మనస్సుకు ఊరట కలిగించే ఓ సంఘటన చోటు చేసుకుంటుంది. ఆదాయ, వ్యయాలలో సమతుల్యత లోపించినప్పటికీ చెప్పుకోదగిన ఇబ్బంది ఏర్పడదు.  ఆరావళి కుంకుమతో లక్ష్మీదేవిని పూజించండి.

# ఆగస్టు - 2014
# రాశిఫలాలు
# కన్య

**మొదటి వారం :** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. నూతన ఒప్పందాలు కలిసి వస్తాయి. సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు. సమస్యలు తీరి ప్రశాంతత లభిస్తుంది. అనుకోని అతిథుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. వృత్తి వ్యాపారాలు సానుకూలంగా ఉంటాయి. స్పెక్యులేషన్‌లో నష్టం రాకపోవడమే పరోక్ష లాభంగా పరిణమిస్తుంది. క్రయ,విక్రయాలు గతంలో కన్నా ఎక్కువగా సాగిస్తారు. జరిపే చర్చలు, సంప్రదింపులు ఈవారం ఫలవంతంగా ఉంటాయి. వైద్యున్ని మార్పు చేసి లాభపడతారు. కోర్టు కేసులు వాయిదాలలో ఉంటాయి. సమీపంలోని దేవీ ఆలయాలను సందర్శించడం, కనకధారాస్తోత్రం పఠించడం మంచిది.

**రెండవ వారం :** కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. భూ వివాదాలు తీరి లబ్ది పొందుతారు. చిన్న నాటి మిత్రుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. పనులలో ఆటంకాలు తొలగు తాయి. ఉద్యోగులకు పదోన్నతులు లభిస్తాయి. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. గృహం, వాహనాలు కొనుగోలు చేస్తారు. వస్తులాభం పొందుతారు. సంతాన విద్యాభివృద్ధి బాగుంటుంది. నిత్యం సిద్ధగంధంతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పూజించడం చెప్పదగినది.

**మూడవ వారం :** ఇతరుల బాధ్యతలను కూడా మీరే నెత్తిన వేసుకుని కార్యక్రమాలను జరుపుతారు. కుటుంబంలో స్వల్పమైన విభేదాలు ఏర్పడే సూచనలున్నాయి. నిలకడలేని ఆర్థిక వ్యవహారాలు చికాకు కలిగిస్తాయి. వీసా, పాస్‌పోర్ట్ వంటి వ్యవహారాలు సానుకూల పడతాయి. ఇన్ని మెలకువలు పాటించినప్పటికీ మానసిక, శారీరక వత్తిడి నుండి తప్పించుకోలేరు. సౌందర్యసాధక చిట్కాల పట్ల ఆకర్షితులవుతారు. భవిష్యత్తు ప్రణాళికల గూర్చి దీర్ఘంగా ఆలోచనలు చేస్తారు. ఒంటరిగా ఉండటానికి ఇష్టపడతారు. చెవి, ముక్కు, గొంతు సంబంధిత ఇబ్బందులు చోటు చేసుకునే సూచనలున్నాయి.

**నాలుగవ వారం :** కుడిచేతితో చేసే పని ఎడమ చేతికి తెలియనివ్వరు. సేవా కార్యక్రమాలలో పాలుపంచు కుంటారు. ఇష్టంలేని వ్యక్తులకు దూరంగా ఉంటారే తప్ప వాగ్వివాదాలకు దిగరు. స్వార్థంలేని లౌకిక ప్రపంచంలో నెగ్గడం కష్టమని భావించే విధంగా కొన్ని సంఘటనలు చోటు చేసుకుంటాయి. న్యాయ స్థానాలను ఆశ్రయిస్తారు. వృత్తి, ఉద్యోగాది వ్యవహారాలను, కుటుంబ వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించగలుగుతారు. ఎంత చేసినా సంతృప్తిలేని ఓ వర్గాన్ని దూరంగా ఉంచాలని కృతనిశ్చయానికి వస్తారు. నిత్యం అష్టమూలికా తైలంతో పసుపు వత్తులనుంచి దీపారాధన చేయడం చెప్పదగినది.

# సెప్టెంబరు - 2014
# రాశిఫలాలు
# కన్య

**మొదటి వారం :** దూరపు బంధువుల నుండి ఆహ్వానాలు అందుతాయి. సంబంధ బాంధవ్యాలు మెరుగుపడ తాయి. సమస్యలు సృష్టించాలనుకున్న వారే మీకు సహాయ పడడం విశేషం. ఆర్థిక లావాదేవీలు లాభ సాటిగా సాగుతాయి. ఋణ బాధలు నుండి బయటపడతారు. వాహన,ఉద్యోగ యత్నాలు కలిసి వస్తాయి. ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. కోర్టు కేసులు పరిష్కార దశకు చేరతాయి. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండండి. ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునేటప్పుడు ఏకపక్షంగా వ్యవహరించడం అంతమంచిది కాదు. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**రెండవ వారం :** ఋణాలను సకాలంలో చెల్లించడానికి గాను కృషి చేస్తారు. నూతన పెట్టుబడులను తాత్కాలికంగా వాయిదా వేయడం మంచిది. సంతానం యొక్క అభివృద్ధి మీకు సంఘగౌరవాన్ని తెచ్చిపెడుతుంది. గతంలో మీకు వాగ్దానం చేసిన వారిని కలిసి మీకు సహాయం చేయవలసినదిగా అర్ధిస్తారు. రాజీ ధోరణితో వ్యవహరిస్తారు. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం లభించక తప్పుకు తిరుగువాడు ధన్యుడు సుమతీ అన్న విధంగా వ్యవహరిస్తారు. మీకు అత్యంత సన్నిహితమైన ఇరువర్గాల మధ్య రాయబారం నడపవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ష్యూరిటీలు ఉండటం వలన లాభం చేకూరదు.

**మూడవ వారం :** కుటుంబసభ్యులతో కలిసి సంతోషంగా గడుపుతారు. ముఖ్యమైన వ్యవహారాలు విజయ వంతంగా పూర్తి చేస్తారు. దూరపు బంధువుల నుండి ధన, ఆస్తి, లాభాలు పొందుతారు. ప్రమోషన్స్, పెండింగ్ వ్యవహారాలు పరిష్కారదశకు వస్తాయి. మీ శత్రువర్గం మీపై చేసే నిందలు,ఆరోపణలు నిజాలు కావని అందరూ గ్రహిస్తారు. ఊహించని ప్రయాణాలు చేస్తారు. క్రమబద్ధమైనటువంటి ఆధ్యాత్మిక సాధనలను ప్రారంభించడానికి అనుకూలమైన సమయం. విజ్ఞాన దాయకమైన కార్యక్రమాలలో పాలు పంచుకుంటారు. తెలియని కొత్త విషయాలను తెలుసుకుంటారు. నిత్యం నాగసింధూరం ధరించండి.

**నాలుగవ వారం :** చేపట్టిన పనులలో ఆటంకాలు తొలగుతాయి. విలువైన వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. బంధువుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. చర్చా గోష్ఠులలో పాల్గొంటారు. భూ వివాదాలు తీరి లబ్ది పొందుతారు. సేవా కార్యక్రమాలపై ఆసక్తి చూపుతారు. శుభకార్యాల విషయాలలో మీ నిర్ణయాలు చర్చనీయాంశమవుతాయి. మీ వ్యక్తిగత రహస్యాలు కాపాడుకోవడానికి ప్రధాన్యతనిస్తారు. నిత్యం ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీదేవిని, సిద్ధగంధంతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పూజించండి.

# అక్టోబరు - 2014
# రాశిఫలాలు
# కన్య

**మొదటి వారం :** రావాల్సిన ధనాన్ని ఇవ్వవలసిన వాళ్ళు సమయానికి అందుబాటులో వుండరు. కోపతాపాలకు, వివాదాలకు దూరంగా వుండడం మంచిది. ఆరటినార వత్తులతో దీపారాధన చేయడం శ్రేయోదాయకం. ఆరోగ్యం, వాహనాల విషయంలో కాస్త మెలకువ అవసరం. వృత్తి వ్యాపారాలలో మార్పులు వుంటాయి. దూర ప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకుంటారు. స్థిరాస్థి వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి. సోదరులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. క్రమశిక్షణకు ప్రాధాన్యతనిచ్చి సరికొత్త నిర్ణయాలను అమలు చేస్తారు. అనేకమందికి అనేక విధాలుగా సహాయ సహకారాలను అందిస్తారు.

**రెండవ వారం :** ఎదురు చూడని అవకాశాలు లభిస్తాయి. పనులలో ఏర్పడిన ఒడిదుడుకులను అధిగమించ గలుగుతారు. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు. నమ్మకంలేని వ్యక్తులకు పరిస్థితులకు లోబడి కొన్ని బాధ్యతలను అప్పగించవలసి వస్తుంది. నూతన ప్రయత్నాలు కలిసి వస్తాయి. జీవిత భాగస్వామి ద్వారా ధనలాభం పొందుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. వృత్తి, ఉద్యోగ,వ్యాపారాలలో మెలకువలు అవసరం. దైవ దర్శనాలు చేసు కుంటారు. నిత్యం ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీదేవిని అర్చించడం చెప్పదగినది. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**మూడవ వారం :** గృహం, వాహనాల కొనుగోలు యత్నాలు సాగిస్తారు. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. తమకు సంబంధం లేకపోయినా పనిగట్టుకొని ఎదుటివారి కుర్చీని లాగి అందులో వేరొకరిని కూర్చోబెట్టే పైశాచిక మనస్తత్వం కలిగిన వారు మీకు ఎదురవుతారు. జాగ్రత్త వహించండి. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండండి. విదేశీయాన ప్రయత్నాలు కలిసి వస్తాయి. పరస్పర విరుద్ధమైన ఆలోచనలు మానసిక సంఘర్షణకు గురి చేస్తాయి. మీకు ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా గానీ మేలు కలిగించే ఒక ఉత్తర్వు వారాంతంలో చేరవలసిన చోటికి చేరుతుంది.

**నాలుగవ వారం :** కుటుంబ సమస్యలు చికాకు కలిగిస్తాయి. అనుకున్నదొకటి జరిగేది వేరొకటిగా వుంటుంది. కోపతాపాలకు, వివాదాలకు దూరంగా వుండండి. ముఖ్యమైన పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. ప్రత్యర్థి వర్గం వారికి దెబ్బతీసే అవకాశం మీరే కల్పిస్తారు. మీమీద ఆధారపడిన వారి కోసం మీ అభిప్రాయాలను మార్చుకుంటారు. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. వారాంతంలో అనుకూలమైన మార్పులు చోటు చేసుకుంటాయి. ఊరటను కలిగించే తీపి కబురును వింటారు. నిత్యం అష్టమూలికా గుగ్గిలంతో గృహంలోనూ, వ్యాపార కేంద్రంలోనూ ధూపం వేయడం చెప్పదగినది.

# నవంబరు - 2014
# రాశిఫలాలు
# <u>కన్య</u>

**మొదటి వారం :** ముఖ్యమైన పనులు సాఫీగా పూర్తి చేస్తారు. విలువైన వస్తువులు, వస్త్రాలు వాహనాలు, స్థలాలు కొనుగోలు చేస్తారు. దూర ప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకుంటారు. స్థిరాస్థి వివాదాలు తీరి ఊపిరి పీల్చుకుంటారు. వృత్తి వ్యాపారాలలో అనుకూలంగా వుంటుంది. తీర్థయాత్రలు చేస్తారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. ప్రముఖులను కలుస్తారు. ఆరావళి కుంకుమతో లక్ష్మీదేవిని పూజించండి. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచ రించండి.

**రెండవ వారం :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. నూతన ఒప్పందాలు కలిసి వస్తాయి. దూర ప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. ఎదురుచూడని అవకాశాలు లాభిస్తాయి. వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. కోపతాపాలకు దూరంగా వుండడం మంచిది. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. సోదరుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు.

**మూడవ వారం :** ముఖ్యమైన వ్యవహారాలు నిదానంగా పూర్తి చేస్తారు. నూతన పెట్టుబడులకు తగ్గ లాభాలు అందుతాయి. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుంటుంది. కొత్త విషయాలు గ్రహిస్తారు. కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు శ్రేయస్కరం. బంధువుల నుండి అందిన సమాచారం సంతోషం కలిగిస్తుంది. వాహనాలు ఆరోగ్య విషయాల పట్ల నిర్లక్ష్యం వద్దు. ఎదుటి వారితో మాట్లాడేటప్పుడు జాగ్రత్త వహించండి ఇది చెప్పదగిన సూచన.

**నాలుగవ వారం :** అప్పులు తీరి ఊరట చెందుతారు. అనుకోని ఆహ్వానాలు అందుకుంటారు. ముఖ్యమైన పనులు సాఫీగా పూర్తి చేస్తారు. దీర్ఘకాలిక సమస్యలు తీరతాయి. జీవిత భాగస్వామి బంధువుల ద్వారా శుభవార్తలు అందు కుంటారు. ఆర్థిక లావాదేవీలు ఆశాజనకంగా వుంటాయి. కొత్త మిత్రులు పరిచయమై సహాయం అందిస్తారు. శత్రువులు సైతం మిత్రులుగా మారతారు. భూ వివాదాల నుండి బయటపడతారు. వాహనయోగం పొందుతారు. నిత్యం కాలభైరవాష్టకం పఠించండి. కాలభైరవరూపును మెడలో ధరించండి.

# డిసెంబరు - 2014
# రాశిఫలాలు
# <u>కన్య</u>

**మొదటి వారం :** వృత్తి, ఉద్యోగ వ్యాపారాల పరంగా చెప్పుకోదగిన ఒడిదుడుకులేవీ ఏర్పడవు. సినీ, కళా, సాహిత్య రంగాలలోని వారికి వస్త్ర వ్యాపారస్తులకు, ఫైనాన్స్ వ్యాపారస్తులకు ఒకటికి రెండుగా జాగ్రత్తలు పాటించడం మంచిది. మీ వాదనలు వినకుండా మీ సన్నిహిత వర్గం మీ పరిధులకు మించిన పనులను చేసిపెట్టమని పోరు పెడతారు. ఆరోగ్య పరంగా స్వల్పమైన ఒడిదుడుకులు చోటు చేసుకుంటాయి. నిష్కారణమైన అసూయా,ద్వేషాలకు కారణాలు అంతుబట్టవు. ఓ సందర్భంలో మంచికి పోయి చెడ్డవారవు తారు. సమాజపు పోకడ ఇంతేనని సరిపెట్టుకుంటారు. తెల్లజిల్లేడు వత్తులతో దీపారాధన చేయండి.

**రెండవ వారం :** అనుకోని ఖర్చులు ఎదురైనా అధిగమిస్తారు. కీలక నిర్ణయాలలో తొందరపాటు వద్దు. కోపతాపాలకు, వివాదాలకు దూరంగా వుండండి. తొందరపాటు నిర్ణయాలు వద్దు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహం లభిస్తుంది. చిన్న నాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. వృధా ఖర్చులకు కళ్ళెం వేయలేరు. విస్తృతమైన చర్చలు నిస్సారంగా సాగుతాయి. మధ్యవర్తిత్వాలు ష్యూరిటీ సంతకాలు క్రయవిక్రయాలకు దూరంగా ఉండటం మంచిది. సెంటిమెంట్ వస్తు భద్రతపట్ల జాగ్రత్త వహించండి. నిత్యం ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీదేవిని పూజించండి.

**మూడవ వారం :** ఈ వారం సమసిపోయిన సమస్యలే కొత్తకోణంలో తారసపడతాయి. స్త్రీలతో విభేదాలు ఏర్పడే సూచనలున్నాయి. ఆర్థిక లావాదేవీలు జరిపేటప్పుడు జాగ్రత్తలు పాటించండి. భవిష్యత్తులో ప్రారంభించబోయే వ్యాపారాలకు గాను వనరులను సమకూర్చుకునే యత్నాలను ముమ్మరం చేయగలుగుతారు. ఎదుటివారిని గుడ్డిగా నమ్మి మోసపోయే సూచనలున్నాయి. పుకార్లు ప్రచారంలో ఉంటాయి. కీలకమైన పత్రాల భద్రతా విషయంలో జాగ్రత్తలు పాటించండి. ఉద్యోగస్తులు ఉన్నతాధికారు లతో మాట్లాడేటప్పుడు సంయమనం పాటించడం మంచిది.

**నాలుగవ వారం :** ఈ వారంలో జీవితభాగస్వామితో స్వల్పమైన విభేదాలు చోటు చేసుకుంటాయి. ఆరోగ్యం నలతగా ఉంటుంది. మీరు ఎంత సర్దుకుపోయినా వివాదాస్పద వ్యక్తిగానే మీపైన ముద్రపడుతుంది. కొత్త ఋణాలను చేస్తారు. పాత ఋణాలను తీరుస్తారు. ప్రయాణాలు లాభించవు. ఉపకరించే మిత్రవర్గం వలన మానసిక ఊరటను కలిగి ఉంటారు. దేనిపైనా దృష్టిని స్థిరంగా కేంద్రీకరించడానికి పరిస్థితులు సహకరించవు. నిత్యం రుద్రకవచం పఠించడం, సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించడం చెప్పదగినది.